సూర్య
నేటి దినపత్రిక
మంగళవారం13 ఫిబ్రవరి 2024 పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# మేఘా...నీకు ఇది తగునా!

**- అడ్డదారుల్లో వనరులు సేకరణ**
**- పేదల అవసరాలే పెట్టుబడి**
**- ప్రభుత్వాధాయానికి గండి**
**- అధికారులు సై**





**గూడూరు, మేజర్‌న్యూస్** మేఘా పేరుకు ఎంఎన్‌సి (మల్టీ నేషనల్ కంపెనీ) చేసేది అడ్డదారుల్లో దోచుకోవడం ఎలా అంటే... పేదల పేరుతో అడ్డదారుల్లో వనరుల సేకరణ చేస్తూ ప్రభుత్వ ఆదాయినిక పెద్ద ఎత్తున గండి కొడుతున్న వైనమిది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్మిస్తున్న ఎక్స్‌ప్రెస్ జాతీయ రహదారుల నిర్మణ పనుల్లో మేఘ సంస్థ “సాగరమాల” రహదారిని దక్కించుకుంది. గూడూరు డివిజన్ పరిధిలోని 16వ నంబరు జాతీయ రహదారి (వరగలి అడ్డ రోడ్డు) నుంచి కృష్ణపట్నం పోర్ట్ వరకు 36 కిలోమీటర్ల నాలుగు వరుసల రహదారి నిర్మాణం చేయాల్సి ఉంది. దీనికి గాను కేంద్ర జాతీయ రహదారుల సంస్థ పిలిచిన నిర్మాణ టెండర్‌ను 909.47 కోట్ల రూపాయలకు రహదారి నిర్మాణ పనులు చేజిక్కించుకున్న ఎంఇఐఎల్ (మేఘ ఇంజనీరింగ్ ఇన్ఫ్రా లిమిటెడ్) సంస్థ ఇటీవల కొద్ది కాలంగా నిర్మాణ పనులను జోరుగా చేస్తోంది. ఇప్పటికే రహదారి అలైన్‌మెంట్ పనులు పూర్తి చేసిన సంస్థ నిర్మాణ పనులు ప్రారంభించింది. రహదారి నిర్మాణంలో అవసరమైన కల్వర్టర్లు ఏర్పాటు సాగుతుంది. ఇదే సమయంలో నిర్మాణంలో ఉన్న సాగరమాల జాతీయ రహదారి నిర్మాణానికి భారీ మొత్తంలో మట్టి, గ్రావెల్ అవసరం అవుతుంది. దీంతోపాటు అనుమతి ఉన్న క్వారీల నుంచి మాత్రమే మట్టి గ్రావెల్ సేకరించాల్సి ఉంటుంది. మరోవైపు ప్రభుత్వం కూడ జాతీయ రహదారి నిర్మాణంలో అవసరమైన భారీ మట్టిని దృష్టిలో ఉంచుకుని నీటి వనరులను పరిశీలించి అభివృద్ధి (పరిమాణం) చేసేందుకు క్షేత్ర స్థాయి సిబ్బందితో నివేదికలు సిద్ధం చేసింది. అయితే అనుమతులు పొంది మట్టి సేకరించడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కావడమే కాకుండా కొద్ది సమయం పట్టే అవకాశం ఉండడంతో అడ్డదారుల్లో వనరుల సేకరణకు పూనుకుంది. చిల్లకూరు మండల పరిధిలోని తిక్కవరం వద్ద ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన అసైన్‌మెంట్ భూములను తక్కువ ఖర్చుతో సేకరించి కొద్ది రోజులుగా భారీగా తవ్వకాలు చేస్తున్నారు. పేదలతో భూమి చదును చేసుకోవాలంటూ రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేయించి అదే అనుమతి అన్నట్లు యధేచ్ఛగా తవ్వకాలు చేస్తున్నారు. రెవెన్యూ అధికారుల సైతం ప్రభుత్వ భక్తి చాటుకుంటున్నారో లేక పెద్ద మొత్తంలో ఇచ్చే నజరానాలకు లోబడి చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారో గాని నిబంధనలు తుంగలో తొక్కుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పొలం వ్యవసాయానికి అనువుగా మర్పు చేసుకోవాలన్నా రెవెన్యూ అధికారులు తదుపరి మైనింగ్ అధికారులకు పంపడం అక్కడ నుంచి ఎంత పరిమాణం తీస్తారో గుర్తించి నామమాత్రపు రాయల్టీ కట్టించుకుని అనుమతి

మిగతా 2లో

## గిరిజన భూములను కొల్లగొడుతున్న అక్రమార్కులు.



**గూడూరు రూరల్. మేజర్ న్యూస్.** గూడూరు రూరల్ పరిధిలో ఖనిజ సంపదకు కొదువ లేదుతెల్లరాయి (వైట్‌క్వార్ట్జ) నిక్షేపాలు అధికంగా ఉన్నాయి. ఇదే అదునుగా భావించిన అక్రమార్కులు గిరిజనులకు ఇచ్చిన ప్రభుత్వ భూముల్లో తవ్వకాలు చేపట్టి సరిహద్దులు దాటించి సొమ్ముచేసు కుంటున్నారు. ఓ వైపు అధికార పార్టీ నేతల ఆశీర్వాదం. మరోవైపు అధికారుల అండ. ఇంకేముంది. మెట్టప్రాంతంలో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. ప్రకృతి సంపద అయిన తెల్లరాయిని (వైట్‌క్వార్ట్జ) లోడ్ల కొద్దీ తవ్వేస్తున్నారు. మార్కెట్లో ఒక లోడ్ రూ. 2 లక్షల వరకు పలుకుతోంది. రోజుకు 20 లోడ్ల వరకు సరిహద్దులు దాటించేస్తున్నారు. ఇలా ప్రకృతి సంపదను దిగమింగుతున్నా అడిగేనాథుడే కరువయ్యారు గూడూరు రూరల్ పరిధిలో ఖనిజ సంపదకు కొదువ లేదు. ముఖ్యంగా మెట్ట ప్రాంతమైన మేఘనూరు, అయ్యవారిపాలెం, కాంద్ర కొండగుంట, ఇంకా పలు గ్రామాల్లో పలు రకాల అరుదైన ఖనిజాలకు ప్రసిద్ధి. వాటిపై కన్నేసిన అక్రమార్కులు గిరిజనుల ప్రభుత్వ భూముల్లో విచ్చలవిడిగా తవ్వేస్తూ అక్రమంగా కోట్ల రూపాయలు విలువచేసే తెల్ల రాయిని ఇతర రాష్ట్రాకు తరలిస్తున్నారు. వాటి ద్వారా కోట్లు గడిస్తున్నారు. అధికార యంత్రాంగానికి తెలిసినప్పటికీ వారి ప్రయోజనాలు వారు పొందుతూ మౌనవ్రతాన్ని పాటిస్తున్నారు. స్థానికంగా ఎవరైనా వ్యతిరేకించిన అక్రమార్కుల దౌర్జన్యం ముందు ఆగలేని పరిస్థితి. తెల్లరాయి అక్రమ రవాణాను అడ్డుకోకపోతే ఈ ప్రాంతంలో మిగిలేది వ్యర్థపు రాళ్లేనని స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ అధికారులకు మొర పెట్టుకుంటున్నారు. గిరిజన భూముల్లో అభం శుభం తెలియని గిరిజనులను మాయ చేసి ఎకరాకు 1000 నుంచి 2000 రూపాయలు వారికి నగదు ఎర చూపి ఆ భూముల్లో కోట్ల రూపాయలు విలువచేసే తెల్ల రాయిని తరలించేస్తున్నారు.

-కన్నెత్తి చూడని పలు శాఖల అధికారులుగూడూరు రూరల్ పరిధిలో మేఘనూరు పంచాయతీలో పెద్దఎత్తున తెల్ల రాయి ఇతర ప్రాంతాలకు తరలివెళ్తుంటే సంబంధిత శాఖ అధికారులు కన్నెత్తి కూడా చూడటం లేదు. ఆ తెల్ల రాయి

మిగతా 2లో

## పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే జగనన్న లక్ష్యం



**-కిలివేటి సంజీవయ్య.**

**సూళ్లూరుపేట (మేజర్ న్యూస్):** 5కోట్ల 13 లక్షలు రూపాయలతో సూళ్లూరుపేటహసామాజిక ఆరోగ్య కేంద్రం అదనపు భవనానికి సోమవారం సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య లాంఛనంగా ప్రారంభోత్సవం

మిగతా 2లో



## ఆత్మకూరులో వైసిపి రెబల్ కౌన్సిలర్ నిరసన ప్రకంపన

4లో...

# మేఘూ...నీకు ఇది తగునా!

ఇవ్వాల్సి ఉంటుందని తెల్సింది. పేదల భూములు ఇలా తవ్వేస్తున్న మేఘ అంకులపాటూరు గ్రామం వద్ద రైతులకు సాగు నీటి సౌకర్యం కల్పించే ముసుగులో భారీ ఎత్తున గ్రావల్ తవ్వి రహదారి నిర్మాణానికి తరలిస్తున్నారు. కాలువ తవ్వకం ద్వార దాదాపు లక్ష క్యూబిక్ మీటర్లకు పైగా గ్రావెల్ తవ్వి రహదారి నిర్మాణానికి మళ్లిస్తున్నారు. కాలువ నిర్మాణం పేరుతో కొందరు సంస్థతో కుమ్మక్కై జేబులు నింపుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడా సామాజిక బాధ్యత ముసుగులో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతుండడం విశేషం. సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా పనులు చేస్తున్నట్లు చెప్పుకుంటూ పెద్ద ఎత్తున ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పనులు చేస్తున్న ప్రాంతాల్లో సామాజిక బాధ్యతగా అవసరాలను గుర్తించి చేసే అవకాశం ఉన్నా అడ్డదారుల్లో చేసి పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడడంపై విమర్శలు వస్తున్నాయి. పేదల భూముల్లో అడ్డదారుల్లో మట్టి సేకరణ కాకుండా అన్ని అనుమతులు పొంది రాయల్టీ చెల్లించి అనుమతులు తీసుకోవల్సి ఉందని పేర్కొంటున్నారు. నీకిది నాకది అన్నట్లు ప్రజలకు అవసరాలు తీరుస్తున్నామన్న సాకుతో తమ పబ్బం గడుపుకోవడంపై మేఘ సంస్థ వ్యవహార శైలిపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. జాతీయ రహదారి నిర్మాణంలో వినియోగిస్తున్న మట్టి గ్రావెల్‌కు తగిన మొత్తంలో రాయల్టీ చెల్లించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికే రహదారి నిర్మాణానికి తీసుకున్న భూమికి పరిహారం చెల్లింపులోనూ పేదలకు మొండి చేయి చూపడం విశేషం. అదేమని అడిగితే మాదేం లేదు అధికారుల నుంచి మాకు అనుమతులు వచ్చాయి అంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. రహదారి నిర్మాణంలో అన్ని వనరుల సేకరణలను అంచనాలు వేసి తదనుగుణంగా నిర్మాణ వ్యయం నిర్ధారించి టెండర్లు పిలిచి ఖరారు చేస్తారు. నిర్మాణ గుత్తేదారులు భారీ ఎత్తు వెనకేసుకునేందుకు అడ్డదారుల్లో వనరులు సేకరించడం..నాసిరకంగా పనులు చేయడం వంటి చీఫ్ ట్రిక్స్‌కు పాల్పడుతుంటారు. ప్రజలకు సామాజిక బాధ్యతగా చేయాలనుకుంటే నిబంధనలు అనుసరించి చేయాలని సూచిస్తున్నారు. అధికారులు సైతం ఇలా అడ్డదారుల్లో సమకరించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వారికి జై కట్టడం కాకుండా నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవల్సి ఉంది.

# గిరిజన భూములను కొల్లగొడుతున్న అక్రమార్కులు.

జోలికి వెళితే పీఠాలు ఎక్కడ కదులుతాయోనని భయపడి పోతున్నారు. ప్రధానంగా రెవెన్యూ, పోలీసులు, మైనింగ్ శాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో తెల్లరాయి మాఫియామరింతరెచ్చిపోతున్నారు. సోమవారం గూడూరు రూరల్ పరిధిలో మేఘనూరు పంచాయతీలో అనుమతులు లేకుండా కోట్ల రూపాయలు విలువ చేసే తెల్ల రాయిని ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా గిరిజనుల భూముల్లో అక్రమంగా తవ్వుతున్న తెల్లరాయి మాఫియాను రెవెన్యూ అధికారులుఅడ్డుకున్నారు.

అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమంగా తెల్లరాయి తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే జగనన్న లక్ష్యం





తడ మార్కెట్ కమిటీ చైర్మన్ పర్వత రెడ్డి ప్రభాకర్ కవిత రెడ్డి,పట్టణ జే సి ఎస్ కన్వీనర్ అయితా శ్రీధర్, స్టేట్ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు తుపాకుల ప్రసాద్, మల్లి శ్రీనివాసులు,కౌన్సిలర్ల మీజూరు రామకృష్ణా రెడ్డి, కొండూరు జనార్ధన్, గుణపాటి మునిస్వామి,బందిలి మహేష్,ముని,సన్నారెడ్డి సౌజన్య,ఉమ్మిటి రమ్య,లక్ష్మమ్మ, కదూరు లక్ష్మమ్మ,పముజుల విజయలక్ష్మి, ముంగర అమరావతి, కో ఆప్షన్ బాబు రావు, మెప్మా అధ్యక్షురాలు స్వప్న,భారతి,పాల మురళి,అలవల సురేష్, వాకాటి బాబు రెడ్డి, కాకి శ్రీరామమూర్తి, చిలక యుగంధర్, దామతోటి లక్ష్మయ్య, మాదరపాక సురేష్,సన్నారెడ్డి గోపి, రాఘవ,బాబు రెడ్డి, తడ మండల కన్వీనర్ కెలివి ఆర్మొగం, తడ జెసిఎస్ కన్వీనర్ సుందరం రెడ్డి, జయ కుమార్ రెడ్డి,దొర రెడ్డి,తడ రాజకుమార్,దాసు, పూడి శివకుమార్, పూడి మురగన్, వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా కన్వీనర్ మావిళ్ళపాటి గోకుల్,దితరులు పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్ లీలావతి, సంజయ్ కుమార్ లను పరామర్శించిన పనబాక భూలక్ష్మి

**తిరుపతి జిల్లా దొరవారిసత్రం సూర్య మేజర్ న్యూస్** నాయుడుపేట మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కందనూరు సంజయ్ కుమార్, లీలావతి లను నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి సోమవారం పరామర్శించారు. సంజయ్ కుమార్ తండ్రి విశ్రాంత ఉపాధ్యాయులు కందనూరు బాపూజీ ఇటీవల కన్నుమూసిన విషయం తెలుసుకున్న పనబాక భూలక్ష్మి సోమవారం నాయుడుపేట పట్టణంలోని కందనూరు సంజయ్ కుమార్ నివాసానికి చేరుకుని ఆయన తండ్రి బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సంజయ్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి భగవంతుడు మనోధైర్యాన్ని



ప్రసాదించాలని కోరారు. ఆమె వెంట పనబాక చిన్న గంగయ్య, పనబాక గంగాధరయ్య ఉన్నారు.

# నిరుద్యోగులను, విద్యార్థులను మోసగించిన రాష్ట్రప్రభుత్వం -ఏబివిపి జిల్లా కన్వీనర్ అశోక్

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** జాబ్‌క్యాలెండర్ లేకుండా, ఫీజ్‌రీయంబర్స్‌మెంట్ లేకుడా విద్యార్థులను, నిరుద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని నెల్లూరు జిల్లా ఏబివిపి కన్వీనర్ మల్లవరపు అశోక్‌రెడ్డి విమర్శించారు. నేను ఉన్నాను, నేను విన్నాను అంటూ నిరుద్యోగులకు, విద్యార్థులకు అనేక హామీలిచ్చిన జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి మాటమార్చి మోసం చేశారని ఆయన దుయ్యబట్టారు.



మెగా డిఎస్‌సి విడుదల , ఫీజ్‌రీయంబర్స్‌మెంట్ ఇవ్వకుండా అందరినీ ఇబ్బందులకు, వారి జీవితాలతో ఆడుకున్న ఏకైక ముఖ్యమంత్రి .గన్మోహన్‌రెడ్డి అని, వారిని క్షోభకు గురిచేశారని, విద్యావ్యవస్థను నిర్వీర్యం చేశారని, రానున్న ఎన్నికల్లో విద్యార్థులు, నిరుద్యోగులు జగన్మోహన్‌రెడ్డికి తగిన గుణపాఠం చెప్పనున్నారని అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. వసతిగృహాల్లో మౌళికవసతులు లేకుండా చేశారని, బడుగు,బలహీన వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేశారని ఆయన విమర్శించారు.

# మనిషివ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే ఆభరణాలు పుస్తకాలు - హెచ్.ఎం అనంతలక్ష్మి





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** పుస్తకాలు మనిషి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే ఆభరణాలని ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని సి. హెచ్. అనంతలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం ఈ పాఠశాలలోని గ్రంధాలయానికి స్థానిక ఆమంచర్ల నటరాజన్ జయంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం ఆయన కుమార్తె సరళాదేవి 300 పుస్తకాలను బహూకరించారు. సోమవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని అనంతలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో నటరాజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా విద్యార్థులకు నటరాజన్ జ్ఞాపకార్థం వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. నటరాజన్ పలుప్రాంతాల్లో మున్సిపల్ కమీషనర్‌గా పనిచేశారని, ఎల్లవేళలా విద్యార్థుల విద్యాభివృద్ధిని కాంక్షించేవారని వారు పేర్కొన్నారు. ఆయన కుటుంబసభ్యులు ఆయన ఆశయాలను కొనసాగించడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయిని అనంతలక్ష్మి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్‌కమిటీ చైర్మెన్ ఒంటేరు మల్లికార్జున, ఉపాధ్యాయులు బి.సి. పెంచలయ్య, డాక్టర్ ఎం. ప్రసాద్, మధుసూధనశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు ఓటర్లజాబితాలను సరిచేయాలి -టిడిపి రాష్ట్ర కార్యదర్శి "దావా"



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గ ఓటర్ల జాబితాలో పలు సవరణలు చేయాల్సి ఉందని, వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు పేర్కొన్నారు. సోమవారం దావా పెంచలరావు స్థానిక ఆర్డీవో కార్యాలయంలో డిటి సంధ్యకు ఒక వినతిపత్రం అందజేశారు. జనవరి22వతేదీన ఎన్నికల కమీషన్ ఓటర్ల తుదిజాబితా విడుదల చేసిందన్నారు. తీరా చూస్తే మృతిచెందిన వారి పేర్లను తొలగించకుండా ఉందని, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు నివాసాలు మార్చుకున్న వారిని ఇక్కడి .జిబితాలో తొలగించలేదని, ఒకే కుటుంబంలోని ఓట్లు ఒక పోలింగ్ కేంద్రంలోకాకుండి వివిద పిఎస్‌ల్లో ఉన్నాయని, సున్న డోర్‌నెంబర్‌తో చాలా ఓట్లు నమోదై ఉన్నాయని, జాబితాలో ఫోటోలు మసగ్గా ఉంటూ సక్రమంగా కన్పించడం లేదని ఆయన పేర్కొన్నారు. అన్నింటిని పరిశీలించి సవరించి సరిచేసి తాజా జాబితా వచ్చేలా చర్యలు తీసుకోవాలని పెంచలరావు కోరారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు షేక్ ఖాదర్‌బాషా, చెరుకూరు తిరుపతినాయుడు, సి. హెచ్. నరేష్, పి. మాల్యాద్రి, చెవుల వెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాతికేళ్ళ పోరాటఫలితాన్ని కాలరాస్తున్న జగన్



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయులు 1994నుండి 2010వరకు పాతికేళ్ళు పోరాడి సాధించుకున్న ఫలితం అప్రెంటీస్ విధానం రద్దు అని, కానీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ జివోను రద్దుచేసి మళ్ళీ అప్రెంటీస్ విధానం అమలుకు యత్నిస్తున్నారని యుటిఎఫ్ నాయకులు తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఆత్మకూరులో సోమవారం అప్రెంటీస్ విధానానికి వ్యతిరేకంగా యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం వద్ద డిఎస్‌సి నోటిఫికేషన్ జివో ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఇది అత్యంత దుర్మార్గపు చర్య అని, వెట్టిచాకిరీని గుర్తుచేస్తుందని, పాతికేళ్ళపాటు తామంతా ఎన్నో ఉద్యమాలు చేసి అప్రెంటీస్ విధానాన్ని రద్దు చేయించుకున్నామని, అంతటి పోరాటఫలితాన్ని రూపుమాపాలని ముఖ్యమంత్రి చూస్తుండడం అత్యంత దుర్మార్గమని వారు విమర్శించారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.గంగాధరం, ఆత్మకూరు మండల యుటిఎఫ్ అధ్యక్షుడు మోహన్‌రావు, ప్రధానకార్యదర్శి ఖాదర్‌బాషా, సీనియర్ నాయకుడు బి.శివప్రసాద్, అనంతసాగరం మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు కొమరగిరి పెంచలయ్య, మర్రిపాడు మండల కార్యదర్శి సుధాకర్, ఆత్మకూరు నియోజకవర్గ ప్రవేటుటీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఒంటేరు మల్లికార్జున, పలువురు ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రామస్వామిపల్లిలో ఆరోగ్యసురక్ష నేడే ఎండివో

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలం రామస్వామిపల్లిలో మంగళవారం ఉదయం 9గంటలకు జగనన్న ఆరోగ్యసురక్షా2 కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపిడివో బాలాజీనాయక్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గ్రామప్రజలు, వైద్యసిబ్బంది, ఉపాధ్యాయులు, సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్లు పాల్గొనాలని ఎండివో కోరారు. ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరుకావాలని బాలాజీనాయక్ కోరారు.

# ప్రజాసమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు




**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:**ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రజాసమస్యల పరిష్కారానికి, నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజాసంక్షేమానికి తమవంతుగా తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ స్ఫూర్తితో అనాదిగా రాజీలేని పోరాటాలు సాగిస్తున్న నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని పేర్కొన్నారు.నియోజకవర్గంలో పలు సమస్యలను గుర్తించామని, పవనన్నప్రజాబాట ద్వారా అన్ని సమస్యలను గుర్తించానని, ఈనియోజకవర్గం అనాదిగా ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురవుతుందని, నేతలిచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదని, ఏఎస్‌పేట పర్యాటకకేంద్రంగా మార్చలేదని, సోమశిల జలాశయంకు మరమ్మత్తులు చేపట్టడం లేదని, ఇసుక అక్రమ త్రవ్వకాలతో సోమశిల జలాశయం వద్ద ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయని నలిశెట్టి శ్రీధర్ పేర్కొన్నారు. దివంగత మంత్రి గౌతంరెడ్డి ఈనియోజకవర్గంకు ఒక పారిశ్రామిక్‌పార్కు, ఒక ప్లాస్టిక్ పరిశ్రమ మంజూరు చేయించగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆ పరిశ్రమను తమ స్వంత జిల్లాలోని బద్వేలుకు తరలించారని ఆయన పేర్కొన్నారు. ఆత్మకూరు సమగ్ర అభివృద్ధి, అన్నివర్గాల ప్రజల సమస్యల పరిష్కారం తన ప్రధాన లక్ష్యమని, ఇప్పటివరకు ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురైన ఈనియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం తాను పోరాటాలు సాగిస్తానని నలిశెట్టి శ్రీధర్ స్పష్టం చేశారు. ఆయన నియోజకవర్గంలో పేరుకుపోయిన సమస్యలను అధ్యయనం చేస్తూ పాదయాత్రలు చేయడం. ఏడాదిన్నర క్రితం సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధి గురించి ప్రభుత్వం పట్టించుకోనందున ఐదురోజుల పాటు రిలేనిరాహార దీక్ష చేపట్టిన విషయం తెల్సిందే. అప్పట్లో ఆయన తమ స్వగృహంలోనే ఆమరణనిరాహారదీక్ష కూడా చేపట్టారు. ఈసందర్భంగా పోలీసులు, అధికారులు వచ్చి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చి దీక్ష విరమింపజేశారు. అయితే ఆసమస్యలు ఏమీ పరిష్కారం కాలేదని, మళ్ళీ ఉద్యమాలు అనివార్యమని శ్రీధర్ పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 73సంవత్సరాలైనా ఈనాటికీ ఆత్మకూరు నియోజకవర్గంలో తాగు, సాగునీటి సమస్యలు సంపూర్ణంగా ప్రజలకు, రైతులకు లభించడంలేదని, అన్ని రకాల మౌళికవసతులు కల్పించబడలేదని, పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించబడలేదని, ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని, ఈ నియోజకవర్గం వివక్షతకు గురైందని, ఈ అంశాలన్నింటి పరిష్కారం కోరుతూ 100కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించినా ఫలితం లేకపోయిందని ఆయన ఆవేదనతో తెలిపారు. ఈనియోజకవర్గంలో సోమశిల జలాశయం ఉన్నా అదికంగా నీరు డెల్టాప్రాంతాలకు, ఇతర జిల్లాలకు, ఇతర రాష్ట్రాలకు సరఫరా అవుతున్నాయని, దశాబ్దాలు గడుస్తున్నా ఈ నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలకు జలాశయం నుండి నీటిని విడుదల చేసే పరిస్థితి లేదని, వరదలకు ప్రాజెక్టు ముందుభాగాన బాగా దెబ్బతినగా రైతులు అరిచిగీపెట్టగా, తాము ఆందోళనకు దిగగా 112కోట్ల రూపాయలు మంజూరుచేశామంటున్నారేకాని పనులు సక్రమంగా జరగడంలేదని పేర్కొన్నారు.ఈపరిస్థితులు చూస్తుంటే రైతుల పట్ల ఎంతటి నిర్లక్ష్యం వహిస్తున్నారో అవగతమవుతుందని శ్రీధర్ తీవ్ర ఆవేదనతో విమర్శించారు. ఈనియోజకవర్గంలో ప్రప్రథమంగా మెట్టప్రాంత ఆయకట్టుకు సాగునీటి కోసం రూపొందించిన ఆనంసంజీవరెడ్డి హైలెవల్‌కెనాల్ దాదాపు దశాబ్ధం క్రితం శంఖుస్థాపనగావించారని, పాలకుల నిర్లక్ష్య, నిధులలేమి వెరసి ఆపనులు ఆగిపోవడంతో ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న రైతాంగం ఆకాంక్షలు, వారి చిరకాలస్వప్నంసాకారం జరగలేదన్నారు. ఐదు దశాబ్ధాల కలగా, మెట్టప్రాంతాకు వరంగా భావించిన నడికుడి-శ్రీకాళహస్తి రైలు మార్గం నత్తనడకన సాగుతుందని, అసలు ఈజిల్లాలో రైల్వేలైన్ కోసం ఒక్క ఎకరా భూమికూడా సేకరించి ఇవ్వలేదని, రైల్వేలైన్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సగం నిధులు వెచ్చించాల్సి ఉన్నా నిర్లక్ష్యం చేస్తున్నారని శ్రీధర్ విమర్శించారు. జిల్లాలో అన్ని ప్రాంతాల్లో పారిశ్రామికాభివృద్ధి జరుగుతుండగా మెట్టప్రాంతమైన ఆత్మకూరు ప్రాంతంలో మాత్రం మంజూరైన ఒక్క పరిశ్రమ తరలివెళ్ళిందని, నిరుద్యోగ యువతకు ఉపాధిలభించే పరిస్థితి చేజారిందని ఆయన విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధి జరగాలన్న తలంపుతో అంచెలంచెల ఉద్యమాలను, రాజీలేని పోరాటాలను సాగిస్తామని శ్రీధర్ పేర్కొన్నారు. అయితే తమ పార్టీ తెలుగుదేశంతో పొత్తు పెట్టుకుందని, రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో తమ కూటమి విజయఢంకా మోగించనుందని, అధికారం ఖాయమని, తాను గుర్తించిన ఆత్మకూరు నియోజకవర్గంలో అవసరమైన అభివృద్ధి సాధనకు, సమస్యల పరిష్కారానికి తనవంతుగా తమ నేతలద్వారా చర్యలు తీసుకునేలా పట్టుదలగా శక్తివంచనలేకుండా కృషి చేస్తానని శ్రీధర్ వెల్లడించారు.

# ఆత్మకూరులో వైసిపి రెబల్ కౌన్సిలర్ నిరసన ప్రకంపన





**-కార్యాలయ ప్రవేశద్వారంవద్ద దీక్ష**

**-నేలపైపరుండిన కౌన్సిలర్**

**-కమీషనర్ హామీతో విరమణ**

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ పాలనపట్ల, జరుగ్గుతున్న అవినీతి,అక్రమాలపట్ల, సమస్యలపట్ల తరచూ నిరసనగ్న గ్నళం విన్పించడం, నిరసనలు వ్యక్తం చేస్తుండే వైసిపి రెబల్ కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి సోమవారం విభిన్న తరహాలో నిరసనకు దిగ్నగా పట్టణంలో ప్రకంపనలు చెలరేగే విధంగా ప్రచారం సాగింది. పురపాలనలో అవకతవకలు, పారిశుధ్యంపట్ల నిర్లక్ష్యం తదితర అంశాలపై సూరా భాస్కరరెడ్డి స్వయంగా బ్లీచింగ్ సమకూర్చడంతోపాటు కార్మికుడుగా తాను చల్లడం, మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో నిలదీయడం, బైఠాయించడం జరుగ్నుతుండేది. కాగా తాను అడిగిన వివరాలు ఇవ్వనందుకు నిరసనగా సోమవారం విభిన్నతరహాలో మున్సిపల్ కార్యాలయ ప్రవేశద్వారం ఎదుట నేలపై పడుకొని నిరసనకు దిగాడు. తాను అడిగిత వివరాలు ఇచ్చేంతవరకు ఎన్నిరోజులైనా ఇక్కడే రేయింబవళ్ళ పడుకుని నిరసన వ్యక్తం చేస్తుంటానని ఆయన నిర్ణయించుకుని బసకు తగిన దుప్పట్లు, దిండ్లు తదితరాలను కూడా అక్కడకు చేర్చుకున్నారు. ఇంతకూ అసలు విషయం ఏమిటంటే సూరాభాస్కరరెడ్డి ఇటు విలేకరులతో అటు మున్సిపల్ కమీషనర్ ఫజులుల్లాతో మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపాలిటీలో అనేక అవినీతి,అక్రమాలు చోటుచేసుకున్నాయని, ప్రజారోగ్యం గాలికొదిలారని, పాలకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, ఇందుకు సంబంధించిన వివరాలను కావాలని తాను అడిగితే మున్సిపల్ అధికారులు ఏమాత్రం స్పందించలేదన్నారు. దాంతో తాను సమాచార హక్కు చట్టం ద్వారా తొలుత కమీషనర్ అర్జీ ఇచ్చానని, గ్నడువుతీరినా వివరాలు ఇవ్వనందున జిల్లాకలెక్టర్‌కు అర్జీ ఇచ్చానని, అయినా ఫలితం లేనందున సమాచారహక్కుచట్టం కమీషనర్‌కు అర్జీ ఇచ్చానన్నారు. 73రోజులైనా ఎవరూ స్పందించలేదని, వివరాలు ఇవ్వలేదని సూరా పేర్కొన్నారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెం సెంటర్‌లో దివంగ్నత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి విగ్రహం ఏర్పాటుకు మున్సిపల్ నిధులు ఏమైనా వెచ్చించారా, ఎంత మొత్తం అనే వివరాలు, పట్టణంలోని మున్సిపల్ బస్టాండు నిర్మాణంలో మున్సిపల్ నిధులు వెచ్చించారా, ఎంతమొత్తం, 2019నుండి మున్సిపల్ జమా,ఖర్చుల వివరాలు, బ్లీచింగ్ కొనుగోలు, మలాథియాన్ కొనుగోలు, శాశ్వత, ఆన్‌కాంట్రాక్ట్,ఔట్‌సోర్సింగ్ తదితర ఉద్యోగ్నులు, కార్మికుల వివరాలు, కౌన్సిల్‌సమావేశపు అజెండా ప్రతులు, తీర్మానాల ప్రతులు తదితర వివరాలను తాను ఒక పౌరుడుగా, ప్రజాప్రతినిధిగా సమాచారహక్కుచట్టం ద్వారా వివరాలు అడిగానన్నారు. వివిద అవినీతి,అక్రమాల ఆరోపణలు ప్రజల్లో అధికంగా ఉండడంతో తాను వివరాలు తెలుసుకోవాలనుకున్నానని భాస్కరరెడ్డి పేర్కొన్నారు. ఆయన నేలపై పడుకుని నిరసన తెలుగ్నుపుతుండగా అక్కడకు వచ్చిన మున్సిపల్ కమీషనర్ షేక్ ఫజులుల్లా భాస్కరరెడ్డి నిరసన విరమించాలని కోరారు. తాను ఎన్నోదఫాలు వినతిపత్రాలు అందించానని, సమాచార హక్కుచట్టం ద్వారా 3స్థాయిల్లో అర్జీలిచ్చానని, అయినా ఇవ్వలేదని, ఆత్మకూరులో సమాచారహక్కుచట్టం అమలు లేదా, మినహాయింపు ఉందా, ఒక ప్రజాప్రతినిధినైన తనకే దిక్కులేకుంటే ఇక సాధారణ ప్రజలపరిస్థితి ఎలా ఉంటుందో అర్ధం చేసుకోవాలని కమీషనర్‌కు వివరించారు. కమీషనర్ ఫజులుల్లా ఆయనతో మాట్లాడుతూ తాను వారం క్రితమే కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించానని, ఈ వివరాలు పరిశీలిస్తానని, వారంరోజుల్లో అందజేస్తానని హామీ ఇవ్వడంతో భాస్కరరెడ్డి నిరసన విరమించారు. కొత్తగా వచ్చిన కమీషనర్ కాబట్టి ఆయన హామీని గౌరవించి నిరసన విరమించానని, వివరాలు ఇవ్వకుంటే తదుపరి కార్యచరణ మరో విధంగా ఉంటుందని సూరాభాస్కరరెడ్డి విలేకరులకు తెలిపారు. కాగా భాస్కరరెడ్డి మున్సిపల్ కార్యాలయంలో నేలపైపడుకొని నిరసనకు దిగారన్న సమాచారం పట్టణంలో ముమ్మర ప్రచారంగా మారి ఏంజరుగ్నుతుందో అన్న ప్రకంపనలు చోటుచేసుకోగా విరమణ అనంతరం ఆ ప్రచారాలకు తెరపడింది.

### టిడిపి మండల అధ్యక్షులు శ్రీనివాసులు

### నాయుడును పరామర్శించిన పనబాక భూలక్ష్మి



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** దొరవారి సత్రం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడును నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి సోమవారం పరామర్శించారు.మండల పార్టీ అధ్యక్షులు వేమ సాని శ్రీనివాసులు నాయుడు తల్లి ఇటీవల కన్నుమూసిన విషయం తెలుసుకున్న పనబాక భూలక్ష్మి సోమవారం సింగనాలతూరు గ్రామంలోని శ్రీనివాసులు నాయుడు నివాసానికి చేరుకుని ఆయన తల్లి కృష్ణవేణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాసులు నాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. ఆమె వెంట పనబాక చిన్న గంగయ్య, పనబాక గంగాధరయ్య ఉన్నారు.

## రాజకీయ ఆజాతశత్రువు కంకణాల రామ్మోహన్ రావు

### ఓజిలి తెదేపా క్రియాశీలక సభ్యులు హఠాన్మరణం

### తెదేపా శ్రేణుల దిగ్భ్రాంతి

### మహోన్నతమైన వ్యక్తిని కోల్పోయామని

### కన్నీటి పర్యంతం

### ఓజిలిలో అలుముకున్న విషాదఛాయలు

### కడసారి చూపు కోసం స్థానికులు, నేతలు

### ఎదురుచూపులు



**తిరుపతి జిల్లా ఓజిలి సూర్య మేజర్ న్యూస్**ఓజిలి యువ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు తండ్రి గారైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత క్రియాశీలక సభ్యులు కంకణాల రామ్మోహన్ రావు హఠాత్తుగా మరణించారు. విజయవాడలో అనారోగ్య కారణంగా చికిత్స పొందుతూ సోమవారం తుది శ్వాస విడిచారు. దీంతో ఓజిలి తెదేపా శ్రేణుల్లో దిగ్భ్రాంతి వ్యక్తమవుతోంది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించినప్పటి నుంచి పార్టీలో ఎటువంటి పదవిని ఆశించకుండా పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి లక్షలాది రూపాయలు ప్రజల కోసం ఖర్చు చేసి ప్రజల కోసం అహర్నిశలు శ్రమించారు. నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి శిష్యులుగా ఓజిలి మండలంలో తెలుగుదేశం పార్టీని నిలబెట్టి నిరంతరం పార్టీ కోసం పనిచేసే నాయకుడు కంకణాల రామ్మోహన్ రావు నాయుడు. పార్టీ కోసం పరితపించే నాయకుడిగా, రాజకీయ అజాతశత్రువుగా ఆయన ప్రజల్లో గుర్తింపు పొందారు. ఆయన మరణ వార్త విన్న మండల ప్రజలు ఇటు తెదేపా నాయకులు కార్యకర్తలు, అభిమానులు జీర్ణించు కోలేకపోతున్నారు. ఆయన మరణ వార్త వినగానే ప్రజలు, నాయకులు కన్నీటి పర్వంతమయ్యారు. పలువురు నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంచి నాయకున్ని, మహోన్నత వ్యక్తిని కోల్పోయామని కన్నీటిపర్యంతమవుతున్నారు. కడసారి చూపు కోసం అభిమానులు స్థానికులు, టీడీపీ శ్రేణులు ఎదురుచూపు చూస్తున్నారు. దీంతో ఓజిలిలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# అభివృద్ధి పనులకు మంత్రి కాకాణి ప్రారంభోత్సవాలు



### హర్షం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు.

**ముత్తుకూరు ,ఫిబ్రవరి 12 ( మేజర్ న్యూస్)** పైన పురం గ్రామపంచాయతీలో సోమవారం సాయంత్రం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. స్థానిక సర్పంచ్ కావలి విజయ్ కుమార్, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ నెల్లూరు శివప్రసాద్ సంయుక్త ఆధ్వర్యంలో మంత్రి ప్రారంభత్సవాలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అనేక అభివృద్ధి పనులకు మంత్రి ప్రారంభత్సవాలు చేసి నాయకులను అభినందించారు. సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్నటువంటి నేలటూరు- పైన పురం రోడ్డు మార్గంలో 1/2 నుండి1/4 కిలోమీటర్ల మధ్య గ్రామపంచాయతీ నిధులు 14.50లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన ఆర్ సి పి పైపు కల్వర్టు నిర్మాణం, అదేవిధంగా జగనన్న కాలనీలో జె జె యం నిధులు 50 లక్షల రూపాయలతో ఇంటింటికి కుళాయి ద్వారా రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ 20.80 లక్షలు రూపాయలతో నిర్మాణం పూర్తి అయినటువంటి భారత్ నిర్మాణ కేంద్రం (విలేజ్ హెల్త్ సెంటర్) భవనాలను మంత్రికాకాణి ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి, ఎంపీపీ గండవరం సుగుణ, వివిధ గ్రామాల వైకాపా సర్పంచులు ఆలపాక శ్రీనివాసులు, మస్తానమ్మ,భక్తాని కనకయ్య, ఉప సర్పంచ్లు రాగాల వెంకటేశ్వర్లు, తిన్నెలపూడి బ్రహ్మానందం, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పోచారెడ్డి చెంగారెడ్డి , నాయకులు దువ్వూరు కోదండరామిరెడ్డి ,వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# హక్కులు,ఆత్మ గౌరవం కాపాడుకుందాం.చంద్రబాబును గెలిపించుకుందాం.

### యువత ఉద్యమించాలి.అందరూ ఒక్కటవ్వాలి.

### ప్రజాస్వామ్యాన్ని పరిరక్షణ

### తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం.

### ఆరూరులో ఇంటింటి తెలుగుదేశం,బాబు షూరిటీ

### భవిష్యత్తు గ్యారెంటీలో గణపర్తి కిషోర్ నాయుడు.



**చిట్టమూరు మేజర్ న్యూస్** 40 ఏళ్ల తర్వాత జగన్ పాలనతో హక్కులు,ఆత్మ గౌరవం కోసం పోరాడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని,వాటిని కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెదేపా చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు పేర్కొన్నారు.పార్టీ ఇన్చార్జి,గూడూరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని ఆరూరులో పార్టీ గూడూరు నియోజక వర్గ యువత ఉపాధ్యక్షులు కావలి శివరెడ్డి, మండల కార్యదర్శి ఆరూరు గిరిబాబు నాయుడు,ప్రధాన కార్యదర్శి గుంపర్ల చిన్నారావు, తిరుపతి పార్లమెంటరీ రైతు అధికార ప్రతినిధి మారంరెడ్డి జనార్ధన్ రెడ్డి, అరవపాలెం సర్పంచ్ నల్లారెడ్డి రాజేష్ రెడ్డి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లూరు మణి,బీసీ నియోజక వర్గ కార్యదర్శి సిహెచ్ మురళీధర్,సీనియర్ నాయకులు కంటేపల్లి వెంకటరమణయ్య (దేవుడు),పల్లం గిల్లయ్య,స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం నిర్వహించి,కర పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల నుండి అన్నింటా ధరాఘాతంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలు,అణగారిన సామాజిక వర్గాలపై నిత్యం దాడులకు పాల్పడుతున్న జగన్ ప్రభుత్వ పోకడలను గమనించాలన్నారు. ఉద్యోగాల కల్పనలో నిరుద్యోగులను ముంచిన ప్రభుత్వంపై యువత ఉద్య మించాలన్న ఆయన ప్రజాస్వామ్య పరిరక్షణ,యువత బంగారు భవిష్యత్తు,ఉద్యోగాల కల్పన చంద్రబాబుతోనే సాధ్యమ న్నారు.పేదలు,రైతులు,మహిళలు,కార్మికులు,ఉద్యోగులు ప్రతి ఒక్కరూ జగన్మోహన్ రెడ్డి ప్రజా వ్యతిరేక పాలనపై విజ్ఞతతో ఆలోచన చేయవలసిన అవసరం ఉందన్నారు.2024 ఎన్నికల్లో చంద్రబాబును ఆశీర్వదించి,ఆదరించాలని అభ్యర్థించారు.ఆరూరులో అభిమానం,ఆప్యాయత పోటెత్తగా అపూర్వ స్వాగతం,ఇంటింటా నీరాజనాలు పలికారు.అంతకు ముందు స్థానిక ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కిషోర్ నాయుడుతో రెట్టించిన ఉత్సాహంతో యువత పాలుపంచుకోగా 13వ రోజు ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో ముత్తు రాజ,కాకి ఏడుకొండలు,మండల యువ నాయకులు సాయి,బల్లి ఉదయ్,దయాఖర్, జగదీష్,గణపతి,కావలి సునీల్, హరిలతో పాటు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విజన్ లెస్ నాయకుడు జగన్

### - ఏపీలో ఇండస్ట్రీస్ జీరో

### - యువతను మోసం ఘనత వైసీపీదే

### - రాష్ట్రాభివృద్ధి జరగాలంటే పరిశ్రమలు రావాలి

### - 2024లో టీడీపీదే అధికారం

### - ప్రజలకి సుపరిపాలన అందిస్తాం

### - మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ.

**నెల్లూరు మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విజన్ లెస్ నాయకుడని,అసలు రాష్ట్రాన్ని ఎలా డెవలప్‌మెంట్ చేయాలో తెలియని వ్యక్తి అని,మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ పొంగూరు నారాయణ విమర్శించారు. బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ పర్యటనలో భాగంగా,ఆయన టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి, నెల్లూరు నగరం 7వ డివిజన్ జలకన్య బొమ్మ, నవాబుపేట పరిసల ప్రాంతాల్లో పర్యటించారు. ముందుగా నారాయణకి స్థానిక నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నారాయణ ప్రతీ ఇంటికెళ్లి,వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం - జనసేన పార్టీలకు అండగా నిలవాలని అభ్యర్థించారు. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే నెల్లూరులో ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని ఆయన ప్రజలకి హామీ ఇచ్చారు. అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లడుతూ ఎక్కడికెళ్లినా మంచి రెస్పాన్స్ వస్తుందన్నారు. ఈ డివిజన్‌లో బీటెక్, ఎంటెక్ లు చదివిన యువత అధిక శాతం ఉన్నారన్నారు. తమకు ఉద్యోగ అవకాశాలు లేవని తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. అందుకు ప్రధాన కారణంగా రాష్ట్రంలో డెవలప్ మెంట్ లేకపోవడమేనన్నారు. యువతకు ఉద్యోగాలు రావాలంటే,ఒకటే మార్గమని,ఆ రాష్ట్రంలో అభివృద్ధి జరగాలని చెప్పారు. ముఖ్యంగా రాష్ట్రంలో పరిశ్రమలు రావాలని, అదే విధంగా వ్యాపారస్తులు ప్రశాంతంగా వ్యాపారాలు చేసుకునే వీలు కల్పించాలన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో ఇండస్ట్రీస్ జీరో అయిపోయిందని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి విజన్ లెస్ నాయకుడని,ఆయనకి డెవలప్‌మెంట్, ప్రజల సంక్షేమం, సుపరిపాలన ఎలా చేయాలో తెలియక వదిలేశాడని ఆరోపించారు. అందువల్లే యువతకు ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయాయని విమర్శించారు. ఖచ్చితంగా 2024లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టబోతుందని,చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే,యువతకు అండగా నిలుస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# గ్రామాల్లో విస్తృతంగా బిజెపి నేతల ప్రచారం



మర్రిపాడు మేజర్ న్యూస్:పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో విస్తృతంగా బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు "పల్లెకి పోదాం" కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు నియోజకవర్గం, మర్రిపాడు మండలం లోని నందవరం, డిసిపల్లి, చిన్నామాచూనురు గ్రామాలలో ప్రజలను కలిసి కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించిన బిజెపి నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం బుజ్జి రెడ్డి,బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కంది మల్లికార్జున రెడ్డి. ఈ సందర్భంగా బిజెపి నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం బుజ్జిరెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ కన్వీనర్ కంది మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు (గావ్ చలో) పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో బిజెపి కార్యకర్తలు వెళ్లి గ్రామ ప్రజలు సమస్యలు తెలుసుకుంటూ అదే విధంగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను గురించి వివరించి గ్రామాల్లో పార్టీ పటిష్ఠ పరిచే విధంగా చేస్తున్నాము అని గ్రామాల్లో జరిగే ప్రతి యొక్క అభివృద్ధి కార్యక్రమానికి వ్యచ్చించే నిధులు డైరెక్ట్ గా కేంద్ర ప్రభుత్వంమే ఇస్తుందని, రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఓటు వేయాలని ప్రజలను కోరడం జరిగింది అని, అయోధ్యలో రామ మందిరం నిర్మాణం అదేవిధంగా ఈ దేశంలో అనేక క్రియాశీలనమైన నిర్ణయాలు తీసుకుని నరేంద్ర మోడీని గ్రామ గ్రామాన ప్రజలు ఎంతో అభిమానిస్తున్నారని మళ్ళీ కేంద్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సడ్డా రమేష్ రెడ్డి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం

### జై భారత్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రామరాజు

వింజమూరు మేజర్ న్యూస్ జై భారత్ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆ పార్టీ ఉదయగిరి నియోజకవర్గ ఇన్చార్జి ముప్పాళ్ళ శ్రీరామరాజు తెలిపారు సోమవారం ఆయన వింజమూరులో విలేకరులతో మాట్లాడుతూ జై భారత్ పార్టీ సమాజంలో ఉన్న అవినీతిని నిరోధించి లంచగొండితనాన్ని నిర్మూలించేందుకు ఆవిర్భవించిందని తెలిపారు అదేవిధంగా నియోజకవర్గంలో పరిచయ కార్యక్రమాలను ఏర్పాటు చేసుకొని పార్టీ సభ్యత్వ నమోదుకు శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు సిబిఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ ఆంధ్ర రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని కాంక్షించి రాష్ట్ర అభివృద్ధి కోసం పార్టీని స్థాపించారన్నారు ఉదయగిరి నియోజకవర్గం మీద ప్రత్యేక శ్రద్ధ చూపేందుకు పార్టీ సిద్ధంగా ఉందన్నారు పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు నియోజకవర్గ ప్రజల ఆశలకు అనుగుణంగా ఓ పెద్ద పరిశ్రమ ఏర్పాటు మండల స్థాయి గ్రామస్థాయిలో మంచితరహా చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు అదేవిధంగా ప్రజలకు అవసరమైన విద్యా వైద్యం మెరుగైన విధంగా అందించేందుకు కృషి చేయడం అలాగే నియోజకవర్గం నుండి వలసలు నివారించడం ఉపాధి అవకాశాలు కల్పించడం తదితర అంశాలపై కృషి



సల్పనున్నట్లు ఆయన తెలిపారు నియోజకవర్గంలోని ప్రతి మండలం నుండి పార్టీ సభ్యత్వం నమోదు చేపడుతున్నామని ఆయన అన్నారు కేవలం ఐదు రూపాయలు చెల్లించి సభ్యత్వాన్ని తీసుకోవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ గౌరవ ఇంచార్జి ముప్పాళ్ళ శ్రీరామరాజు సీతారాంపురం మండల బాధ్యులు కేవీ రాజు తదితరులు ఉన్నారు

# ప్రతిభా విద్యార్థులకు అభినందనలు

వింజమూరు మేజర్ న్యూస్ వింజమూరు లోని బాలుర ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు తమ ప్రతిభను వెలికి తీసుకుని అభినందనలు అందుకున్నారు ఇటీవల అపస్ ఉపాధ్యాయ శాఖ నిర్వహించిన ప్రతిభాపాటవ పరీక్షల్లోనూ అలాగే ఆదివారం యూటీఎఫ్ శాఖ నిర్వహించిన ప్రతిభాపాటవపరీక్షలలో అత్యద్భుతమైన ప్రతిభను చాటి విజేతలుగా నిలిచారు ఆ విద్యార్థులను సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్ మాలకొండయ్య ఉపాధ్యాయ బృందం వారిని అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల కు చెందిన వై నిఖిల్ ఎస్కే బాదుల్లా అభిలాష విద్యార్థులు యుటిఎఫ్ నిర్వహించిన ప్రతిభా పరీక్షలలో మూడు స్థానాలను కైవసం చేసుకుని మిగిలిన విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచారన్నారు అలాగే అపోస్ నిర్వహించిన పోటీలలో కూడా వై నిఖిల్ యు అభిలాష మహిత్ విద్యార్థులు తమ ప్రతిభను చాటి పాఠశాల పేరు నిలిపారు అని



అన్నారు విద్యార్థులు ఎంతటి ప్రతిభను చాటే ఎందుకో ఉపాధ్యాయుల ప్రోత్సాహం అభినందనీయమని ఆయన అన్నారు

# అటవీ భూమిలో అక్రమ మైనింగ్.

### కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన గ్రామస్థులు

పొదలకూరు మేజర్ న్యూస్ మండలంలోని మొగళ్ళూరు గ్రామంలోని ఫారెస్ట్ భూమిలో అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలని టీడీపీ రైతు సంఘం నాయకులు కోడూరు. పెంచల భాస్కర్ రెడ్డి, మండల,తెలుగు యువత అధ్యక్షులు తలచీరు. మస్తాన్ బాబు,వెన్నెపూస.రాజశేఖర్ రెడ్డి కోరారు. సోమవారం నెల్లూరు కలెక్టరేట్లో జరిగిన గ్రీవెన్స్ డే లో జిల్లా కలెక్టర్ హరి నారాయణ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొగళ్ళూరు రెవిన్యూ గ్రామంలోని సర్వేనెం. 325, 286 రీసర్వే ఎల్.పి.ఎం నెం. 685లో సుమారుగా 1000 ఎకరాలలోని అటవీభూమిలో సుమారుగా గత 15 రోజుల నుండి అక్రమ మైనింగ్ చేపట్టారు. గ్రామస్తుల ప్రమేయం లేకుండా గుర్తు తెలియని ప్రవేటు వ్యక్తులు గ్రామానికి దక్షిణంవైపు, ఊచపల్లి రోడ్డుకు పడమరవైపున తెల్లరాయిని గుర్తించిన మాఫియా ఒక 200ప్రొక్లేన్, 12 టైర్లు కల్గిన రెండు టిప్పర్లు, ఒక జేసీబీ, రంధ్రాలు వేసే ఒక ట్రాక్టరు, 2 ట్రాక్టర్లు, 24 గంటలు యంత్రాలతో పనులు చేస్తున్నారని తెలిపారు. తెల్లరాయిని వెలికి సమీపంలో డంపింగ్ చేసి గత నాలుగురోజులుగా ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నారని వెల్లడించారు. అటవీప్రాంతంలో తెల్లరాయిని వెలికితీసే క్రమంలో సుమారుగా 20 నుండి 30 అటవీప్రాంతంలో చుట్టుపక్కల గ్రామాలైన వావింటపర్తి, ఊచపల్లి, గురవాయపాళెం, మొగళ్ళూరు, అంకుపల్లి గ్రామంలోని అన్నీ రకాల పశువులు, మేకలు, అవులు, గొర్రెలు ప్రతిరోజు వచ్చి మేతమేస్తుంటాయన్నారు. ఈక్రమంలో పశువులు, వాటిని మేపే పశువుల కాపరులు ప్రమాద భారిన పడే అవకాశం ఉందన్నారు. చట్టపరమైన అనుమతులు లేని ఈ అక్రమ మైనింగ్ను ఆపించి, అడవులను ధ్వంసం చేస్తున్న ఈ మైనింగ్ మాఫియా చర్యలు తీసుకోవాలని, వాహనాలను, తెల్లరాయిని తక్షణమే సీజ్ చేసి భవిష్యత్తులో ఇలాంటి అసాంఘీక కార్యక్రమాలు మరలా జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో దశరధరామి రెడ్డి,చిన్న ఓబుల్ ,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కు నాణ్యమైన భోజనం అందిస్తున్నాం



ఉదయగిరి మేజర్ న్యూస్. స్థానిక మేకపాటి గౌతంరెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాల వసతిగృహంలో ఉండే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ గోపికృష్ణ పేర్కొన్నారు. సోమవారం కళాశాలలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఇటీవల కళాశాలలో చదివే విద్యార్థులు కలుషిత ఆహారం తిని అ నారోగ్యానికి గురయ్యారనే విషయం ఆవాస్తమన్నారు. కొంతమంది విద్యార్థులు సాధారణ ఆనారోగ్య కారణాల వల్ల అస్వస్థతకు గురై చికిత్స నిమిత్తం ప్రభుత్వం వైద్యశాలకు వెళ్లారన్నారు. ఒకరిద్దరు విద్యార్థులు బయట తిన్న ఆహారం కారణంగా అస్వస్థతకు గురయ్యాయన్నారు. మేకపాటి కుటుంబీకుల ఆధ్వర్యంలో కళాశాల నడుస్తుందని చెప్పడం వాస్త వం కాదన్నారు. కళాశాల ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తుందన్నారు. విద్యార్థుల ఆహారం, తాగునీరు విషయంలో తగ్గ నాణ్యతాప్రమాణాలు పాటిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొసెసర్ ఎస్. హేమలత, వార్డెన్ వైబాలచంద్ర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### గోడపాకల రామమ్మ జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు



కోట, మేజర్ న్యూస్మండల పరిధిలోని శ్యామసుందరపురానికి చెందిన గోడ పాకల రామమ్మ జ్ఞాపకార్థం మజ్జిగ , మంచినీటి చలివేంద్రాన్ని సోమవారం మెయిన్ రోడ్ లో ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని శ్రీ కోటమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ నల్లపురెడ్డి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నల్లపురెడ్డి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ శ్యామ సుందరపురానికి చెందిన గోడ పాకల రామమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారుడు సుబ్బారావు గత 6 సంవత్సరాలుగా ప్రజల సౌకర్యార్థం మజ్జిగ ,మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు ,ప్రయాణికులకు, బాటసారులకు వేసవి తాపానికి ఇది ఎంతోఉపయోగకరమని ..సుబ్బారావు ఇలాంటి సేవ కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వాకా విజయభాస్కర్ రెడ్డి,రాయపు సుబ్రహ్మణ్యం, మీజూరు చంద్రప్రకాష్, నందన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

### మెనూ ప్రకారం భోజనం వడ్డించాలి.

ఉదయగిరి మేజర్ న్యూస్.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం వడ్డించాలని ఎంఈవో షేక్ మస్తాన్వలి సూచించారు. సోమవారం మండలంలోని వెంకట్రావుపల్లి ప్రాథమికోన్నతపాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల పఠన, అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. సామర్థ్యాలు తక్కువున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. అనంతరం సంబంధిత రిజిస్టర్లు పరిశీలించి ఉపాధ్యాయులకు తగు సూచనలు, సలహాలు అందజేశారు.

# ఓటమి భయంతో వైసీపీ నేతల చీప్ ట్రిక్స్.

**-ఎన్ని కుట్రలు చేసినా నారాయణ గెలుపును ఆపలేరు.**

**-అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పూర్తి కావాలన్నా, నెల్లూరు నగరానికి దోమల బాధ నుంచి విముక్తి కలగాలన్నా టీడీపీతోనే సాధ్యం.**

**- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి.**



**నెల్లూరు మేజర్ న్యూస్:**వచ్చే ఎన్నికల్లో డాక్టర్ పొంగూరు నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ నెల్లూరుసిటీలోని 11వ డివిజన్ గొడేట్టి నాగేంద్ర ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసీపీకి సింగల్ డిజిట్ కూడా రాదు.రాజకీయ కోణంలోనే నారాయణ మెడికల్ కాలేజీ పై ప్రభుత్వ దాడులు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే నెల్లూరు నగరంలో అభివృద్ధి జరిగింది. వైసీపీ పాలనలో చేసింది శూన్యం అని అన్నారు.నెల్లూరును స్మార్ట్ సిటీ చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి నారాయణను ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వేణు,చికోలు నారాయణ,సునీల్ రెడ్డి, పురం రాంకీ,మొహిద్, రాజి తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణా కేంద్రం పై డిల్లీ బృందం విచారణ

**ఉదయగిరి మేజర్ న్యూస్.**ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకానికి సంబంధించి ఉదయగిరి పట్టణంలో ఏర్పాటు చేసిన ఓ శిక్షణ కేంద్రం పై సోమవారం ఢిల్లీ బృందం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ ఆంధ్ర, తెలంగాణ రీజనల్ డైరెక్టర్ ఎం శ్రీనివాసరావు, జాయింట్ డైరెక్టర్ విద్యానంద్ మాట్లాడుతూ చేతివృత్తుల వారి అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పీఎం విశ్వకర్మ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఉదయగిరి పట్టణంలో ఏర్పాటు చేసిన ఓ శిక్షణ కేంద్రం శిక్షణ సక్రమంగా ఇవ్వడంలేదని, లబ్ధిదారల నుంచి నగదు వసూలు చేస్తున్నారని పిర్యాదులు అందాయన్నారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శిక్షణ కేంద్రాన్ని పరిశీలించి వసతులు, తరగతుల నిర్వహణ తీరుతోపాటు లబ్దిదారులను విచారించడం జరిగిందన్నారు. విచారణలో గుర్తించిన అంశాలను నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు అందజేయడం జరుగుతుందన్నారు. అనం తరం స్థానిక బాలుర వసతిగృహంలో ఏర్పాటు చేసిన న్యాక్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ మౌళి, జిల్లా శిక్షణాధికారులు అప్పారావు, ప్రకాష్ సిబ్బంది పాల్గొన్నారు.



# సమస్యలను అధికారులు పరిష్కరించాలి : పోలంరెడ్డి

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**మండలంలోని ఆయా శాఖలలో ఉన్న సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు ఎంపిడిఓ కె సురేష్ బాబు ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పోలంరెడ్డి శేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్బంగా అధికారులు వారి వారి శాఖల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, వైసీపీ మండల ఉపాధ్యక్షులు గంజి మాతయ్య యాదవ్, వైస్ ఎంపిపి సుధారాణి, ఎంపిటిసిలు సర్పంచ్ లు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయండి.

**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16వ తేదీన తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెను విజయ వంతం చేయాలని వామ పక్ష నాయకులు పిలుపు నిచ్చారు. గూడూరు పట్టణంలోని పాత బస్టాండు ప్రాంతంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం నాయకులు కర పత్రాలు విడుదల చేశారు. అనంతరం ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టారు. ఈ సందర్భంగా వామ పక్ష నాయకులు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వ కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలు, మత తత్వ ధోరణులకు నిరసనగా ఈ నెల 16వ తేదీన దేశ వ్యాప్త సమ్మె తలపెట్టామన్నారు.రాష్ట్రంలో కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలు కూడా సహించబోమని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమ్మెలో ప్రజలు పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం నాయకులు సీహెచ్. ప్రభాకర్, జీ. శశి కుమార్, షేక్ కాలేషా, గుండాల రమేష్, ఎంబేటి చంద్రయ్య, కే. నారాయణ, జోగి శివ కుమార్, పామంజి మణి, బుడతాటి చంద్రయ్య, బీవీ రమణయ్య, టీ. వెంకట్రామిరెడ్డి, సురేష్, అడపాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఏ ఎస్ ఐ మృతి

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న వై సుబ్రహ్మణ్యం గత కొద్ది రోజులుగా అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్నారు ఈ క్రమంలో కావలిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు ఆయన వింజమూరు పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా తదుపరి ఏఎస్ఐ గా పదోన్నతి పొంది విధులు నిర్వహించారు శాంతి భద్రతల విషయంలో తనదైన శైలిలో బాధ్యతగా వ్యవహరించారు ఈ సందర్భంగా వింజమూరు ఎస్ఐ సిహెచ్ కోటిరెడ్డి సిబ్బంది ఆయన మృతికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు

## ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి



**ఉదయగిరి మేజర్ న్యూస్.** పేదలందరికీ ఇళ్ల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ చేపడుతున్న ఇళ్ల నిర్మాణాలనుత్వరితగతిన పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ ఇన్చార్జి డీఈ ఈవీ ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక డీఈ కార్యాలయంలో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్దిదారులకు అవగాహన కల్పించి వీలైనంత త్వరగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలు ఏఏ దశల్లో ఉన్నాయో నివేదిక సమర్పించాలన్నారు. అనంతరం తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్కుఇనస్పెక్టర్ ఎం. హర్షవర్ధన్రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ పదవి బాధ్యతలు చేపట్టిన కే.కల్యాణి.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**తిరుపతి జిల్లా నాయుడుపేట మండల నూతన తహసిల్దారుగా కే. కళ్యాణి పదవీ బాధ్యతలు స్వీకరించారు. నాయుడుపేటలోని తహసిల్దార్ వారి కార్యాలయంలో సోమవారం నూతన తహసిల్దార్ కళ్యాణి పదవీ బాధ్యతల సందర్భంగా పలువురు రెవెన్యూ సిబ్బంది ఆమెకు శాలువా, పుష్ప గుచ్చాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కళ్యాణి మాట్లాడుతూ నాయుడుపేట మండల ప్రజలకు రెవెన్యూ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## సిద్దేశ్వరం లో రాజ గోపాల్ రెడ్డి కుటుంబం ప్రత్యేక పూజలు

**సీతారాంపురం మేజర్ న్యూస్** మండలంలో ప్రముఖ పుణ్య క్షేత్రం అయిన సిద్దేశ్వరం లో ఉదయగిరి వైయస్సార్ సీ పి సమన్వయ కర్త మేక పాటి రాజగోపాల్ రెడ్డి, మండల కన్వీనర్ చింతం రెడ్డి సుబ్బారెడ్డి కుటుంబాలు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఆలయ సిబ్బంది వారిని ప్రత్యేకంగా ఆహ్వానించారు.వారు తొలుత వినాయకుని వద్ద పూజలు నిర్వహించి శివాలయం లో శివునికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కు కున్నారు.అనంతరం ఇష్ట కామేశ్వరి అమ్మవారి ఆలయం దగ్గర, కాసి నాయన ఆలయం వద్ద పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి సిద్దయ్య దంపతులు రాజగోపాల్ రెడ్డి, చింతం రెడ్డి కుటుంబాలను పూల మాల శాలువాలతో సత్కరించి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్య క్రమంలో మేకపాటి అభినవ్ రెడ్డి,ఎంపీపీ చింతం రెడ్డి పద్మావతి,లోకేష్ రెడ్డి,మండల %యిఎం% కన్వీనర్ బాలినేని మాబు,దేవమ్మ చెరువు ఉప సర్పంచ్ లకిడి బ్రాహ్మయ్య, సిద్దయ్య,ఇంచార్జి,ఏ ఈ బాలినేని ప్రవీణ్ కుమార్, అక్కి భాస్కర్ రెడ్డి, నరసింహారెడ్డి, గంగాధర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నకి చెబుతాం అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి





## - జిల్లా కలెక్టర్ హరి నారాయణన్

**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్)** జగనన్నకి చెబుదాం (స్పందన) అర్జీలు వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కలెక్టర్ హరి నారాయణన్, డి ఆర్ ఒ ఇంచార్జీ బాపురెడ్డి, డిఆర్డిఏ పిడి సాంబ శివా రెడ్డి, డి. పి ఒ సుస్మిత ప్రజల నుండి అర్జీలు స్వీకరించి అధికారులకు ఇచ్చి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలు గడువులోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వస్తున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి త్వరగా పరిష్కరించాలన్నారు. జిల్లాలో భూములకు సంబంధించిన సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని సర్వే అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి సాంబశివారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, నడా విసి బాపిరెడ్డి, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ కన్నమ నాయుడు, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజు, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, ఇరిగేషన్ శాఖ ఎస్.ఇ కృష్ణ మోహన్, ఐ.సి.డి.ఎస్.ప్రాజెక్ట్ డైరెక్టర్ హేనా సుజన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పెంచలయ్య, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు రమేష్, వెంకటయ్య, రాజ్యలక్ష్మి, పరిమళ, సమగ్ర శిక్ష ఏపీసి ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఆటలోనే కాదు, ఆపధలోనూ మేమున్నాం: సీనియర్ క్రికెట్ అసోసియేషన్



**చిల్లకూరు మేజర్ న్యూస్:** చిల్లకూరు మండలం,రామారెడ్డి పాళ్ళెం గ్రామానికి చెందిన ఏలూరు చంద్రశేఖర్ ప్రమాదంలో గాయపడి అపోలో హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న నేపథ్యంలో, సీనియర్ క్రికెట్ అసోసియేషన్ తరపున సుమారు లక్ష రూపాయల నగదును అందజేశారు.తమ సహచర క్రికెట్ ఆటగాడు అయిన చంద్రశేఖర్ రోడ్డు ప్రమాదంలో గాయపడి,ఆపరేషన్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడడంతో సీనియర్ క్రికెటర్లు అందరూ కలిసి తమవంతుగా నగదును అందజేసి “ఆటలోనే కాదు,ఆపధలోనూ మేమున్నాం” అని నిరూపించారు.ప్రతి సంవత్సరం ఒక పండులగా జరుపుకొనే సీనియర్ క్రికెట్ టోర్నమెంట్ లోని క్రికెటర్లు ఒక అసోసియేషన్ ఏర్పాటు చేసుకుని, వారు సమకూర్చుకొన్న నగదును ప్రభుత్వ పాఠశాలకె కాకుండా సహచర ఆటగాళ్లుకు అవసమైనప్పుడు ఆదుకోవడం నైజంగా మారింది.

# కావలి రూరల్ మండలంలో నుండి అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీలో చేరిన వైసిపి నేతలు.





**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా కావ్య కృష్ణారెడ్డి నియామకంతో కావలి నియోజకవర్గం ప్రజల్లో ఉత్సాహము రోజురోజుకు పుంజుకుంటుంది. అంతేకాకుండా అనేకమంది వైసిపి కార్యకర్తలు కావ్య కృష్ణారెడ్డి నాయకత్వాన్ని కోరుకుంటూ ఆయన్ని బలపరుస్తూ రోజురోజుకీ పండగ వాతావరణాన్ని ముసునూరులో తెలుగుదేశం పార్టీ కార్యాలయం తలపిస్తుంది. ఆ విధంగానే కావలి రూరల్ మండలం అన్నగారి పాలెం పంచాయితీ పోలోదరు గ్రామం కు చెందిన పలు కుటుంబాలు వైసీపీని వీడి సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు కావలి తెలుగుదేశం పార్టీ రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కావలి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కావ్య కృష్ణారెడ్డి వారికి తెలుగుదేశం పార్టీ కండువాని కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. గ్రామ మాజీ వార్డ్ మెంబర్ కాకి పుష్పమ్మ, గ్రామ పెద్ద అరగల సీనయ్య, కాకి నాగేశ్వరరావు, అరగల లక్ష్మణ్ నారాయణ, గల్లా రమణమ్మ ,అరగల ఆదిలక్ష్మి, కాకి శారదమ్మ గల్లా జయశ్రీ ,జి రమణమ్మ తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో చేరడం ఎంతో సంతోషం ఉందని కావలి టిడిపి ఇన్చార్జి కావ్య కృష్ణారెడ్డితెలిపారు. అనంతరం అందరికీ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి శ్రీనివాసులు నెల్లూరు పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి పెనుబాపుల వెంకటేశ్వర్లు, వాయిల తిరుపతి, కాటంగారి వెంకట్రావు, నెల్లూరు రాజేష్, అరగల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

### షేక్ సయ్యద్ మౌలానా కి నివాళులర్పించిన కావ్య కృష్ణారెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** రక్తదాత ప్రేరేపితులు షేక్ సయ్యద్ మౌలానా మృతి చెందారు. విషయం తెలుసుకున్న కావలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కావ్య కృష్ణారెడ్డి సోమవారం కసాయి వీధిలో ఉన్న వారి నివాసానికి వెళ్లి వారికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి విషయం తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారితోపాటు స్థానిక తెలుగుదేశం నేతలు కార్యకర్తలు ముస్లిం సోదరులు ఉన్నారు.

### కావలి రూరల్ మండలంలో నుండి అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీలో చేరిన వైసిపి నేతలు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా కావ్య కృష్ణారెడ్డి నియామకంతో కావలి నియోజకవర్గం ప్రజల్లో ఉత్సాహము రోజురోజుకు పుంజుకుంటుంది. అంతేకాకుండా అనేకమంది వైసిపి కార్యకర్తలు కావ్య కృష్ణారెడ్డి నాయకత్వాన్ని కోరుకుంటూ ఆయన్ని బలపరుస్తూ రోజురోజుకీ పండగ వాతావరణాన్ని ముసునూరులో తెలుగుదేశం పార్టీ కార్యాలయం తలపిస్తుంది. ఆ విధంగానే కావలి రూరల్ మండలం అన్నగారి పాలెం పంచాయితీ పోలోదరు గ్రామం కు చెందిన పలు కుటుంబాలు వైసీపీని వీడి సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు కావలి తెలుగుదేశం పార్టీ రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కావలి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కావ్య కృష్ణారెడ్డి వారికి తెలుగుదేశం పార్టీ కండువాని కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. గ్రామ మాజీ వార్డ్ మెంబర్ కాకి పుష్పమ్మ, గ్రామ పెద్ద అరగల సీనయ్య, కాకి నాగేశ్వరరావు, అరగల లక్ష్మణ్ నారాయణ, గల్లా రమణమ్మ ,అరగల ఆదిలక్ష్మి, కాకి శారదమ్మ గల్లా జయశ్రీ ,జి రమణమ్మ తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో చేరడం ఎంతో సంతోషం ఉందని కావలి టిడిపి ఇన్చార్జి కావ్య కృష్ణారెడ్డితెలిపారు. అనంతరం అందరికీ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి శ్రీనివాసులు నెల్లూరు పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి పెనుబాపుల వెంకటేశ్వర్లు, వాయిల తిరుపతి, కాటంగారి వెంకట్రావు, నెల్లూరు రాజేష్, అరగల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

### బహిరంగ సభను జయప్రదం చేయండి పసుపులేటి సుధాకర్.



**కావలి మేజన్ న్యూస్** కావలి పట్టణంలో ఫిబ్రవరి 14 మధ్యాహ్నం మూడు గంటలకు బుధవారం రోజున ఉదయగిరి రోడ్డులో ఉన్న పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో సమర శంఖారాం పూరించే వేదిక ,బహిరంగ సభకు యువతి, యువకులు ,మార్పు కోరే నిరుద్యోగులు ఈ బహిరంగకు సభకు హాజరు కావాలని పి ఎస్ ఆర్ ట్రస్ట్ అధినేత పసుపు లేటి సుధాకర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రస్తుత జరుగుతున్న రాజకీయ పరిస్థితుల గురించి రానున్న 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడే నాయకులను ఎన్నుకునేందుకు వారి వాదన వినిపించేందుకు నిర్వహిస్తున్న ఈ బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాలని పిఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పసుపులేటి సుధాకర్ పిలుపునిచ్చారు.